హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియమితులు కాగా మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మణిలాల్ షా, టీపీసీసీ కార్యదర్శి రాజేందర్‌యాదవ్ మంత్రిని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.28 వ తేదీ నుంచి నిర్వహించే ప్రజాపాలనను పకడ్బందీగా అమలు చేసేందుకు మంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. - **అబిడ్స్, డిసెంబర్ 26**

అభివృద్ధికి నిధులు సమకూర్చండి

బహదూర్‌పుర అభివృద్ధికి నిధులు సమకూర్చాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుడు పులిపాటి రాజేశ్‌కుమార్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శాలువతో సన్మానించి పాతనగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు.
- చార్మినార్, డిసెంబర్ 26

హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నియమితులైన రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మంగళవారం చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కె.వెంకటేశ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సన్మానించారు.
- చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 26

తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం చేసుకున్న రాష్ట్ర పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, చిత్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి. **- అబిడ్స్, డిసెంబర్ 26**

అభివృద్ధి పనులు చేపడుతున్నాం

అభివృద్ధి పనులను చేపడుతున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం ఖాదర్‌బాగ్‌లో ఎమ్మెల్యే, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా సీవరేజీ ఓవర్ ఫ్లో, తాగునీరు, రోడ్ల సమస్యలపై స్థానిక నాయకులు మహ్మద్ షబ్బీర్‌ఖాన్ ఎమ్మెల్యేకు వివరించారు. **- మెహిదీపట్నం, డిసెంబర్ 26**

కూచిపూడి నృత్య కళాసంస్థ సుమధుర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురు శ్రవ్య మానస భోగిరెడ్డి శిష్య బృందం 300 మంది కళాకారులచే నృత్య సంగీత విభావరి ' సుమధురోత్సవం 'ను రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మామిడి హరికృష్ణ, నాట్యగురువు భాగవతుల సేతురామ్, శ్రీకళాకృష్ణ, సినీతారలు హేమ, రూపలక్ష్మి విచ్చేశారు. సంగీత గురువు శ్రీయెల్ల మురళి, ప్రతాప్ సారథ్యంలో ఐర అకాడమీ చిన్నారుల భక్తి సంగీత కార్యక్రమం అలరించింది. **- రవీంద్రభారతి, డిసెంబర్ 26**

బీఆర్ఎస్ హయాంలోనే బీసీల అభివృద్ధి

శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్వాన్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట డివిజన్ అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకుంటున్న నరేశ్‌కుమార్

కార్వాన్, డిసెంబర్ 26 : తెలంగాణలో బీసీల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కృషి జరిగిందని శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్ పేర్కొన్నారు. కార్వాన్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ప్రతినిధులు బండ ప్రకాశ్‌ను మంగళవారం కలిసి ముదిరాజ్ భవన్ నిర్మాణం కోసం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బండ ప్రకాశ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ భవన్ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్వాన్ ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ఆలేటి సురేశ్ ముదిరాజ్, డీఏ. శంకర్ ముదిరాజ్, సాయి కిరణ్, తేజ పాల్గొన్నారు.

గులాబీ శ్రేణులు ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లండి

చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 26 : రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమేనని, ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లాలని బీఆర్ఎస్ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇన్‌చార్జి ముప్పిడి సీతారాంరెడ్డి అన్నారు. మంగళవారం ఎస్సార్టీ కాలనీలోని ఆయన నివాసంలో కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ చాంద్రాయణగుట్ట డివిజన్ నూతన అధ్యక్షుడిగా టి.నరేశ్ కుమార్‌కు బాధ్యతలను అప్పగించారు. సీతారాంరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకాలం నుంచి ప్రజల మంచి కోసం ఆలోచన చేసిన ఒక్కే ఒక్కడు కేసీఆర్ అన్నారు.

జాతీయ కుస్తీ పోటీలకు తరలిన హైదరాబాద్ క్రీడాకారులు

జాతీయ కుస్తీ పోటీలకు ఎంపికైన హైదరాబాద్ క్రీడాకారులు ఢిల్లీకి మంగళవారం బయలు దేరారు. ఢిల్లీలోని త్యాగరాజ స్టేడియంలో 67వ జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు కోచ్ కట్ట శ్రీనివాస్, మౌనిక నేతృత్వంలో క్రీడాకారుల బృందం సంసిద్ధం అయ్యారు. – మెహిదీపట్నం డిసెంబర్ 26

చిన్నారి క్షేమం..

తల్లిదండ్రులకు అప్పగింత

- **గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు**

తండ్రి చెంత కిడ్నాప్‌కు గురైన చిన్నారి, డీసీపీ సాయిచైతన్య, అదనపు ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం

చార్మినార్, డిసెంబర్ 26 : పెండ్లి ఏండ్లు గడుస్తున్నా ఓ మహిళకు పిల్లలు కలుగలేదు. తన బిడ్డకు ఎలాగైనా ఓ పాపను అందించి వారి ఇంట్లో సంతోషాలు నింపాలని ఆమె తల్లి కలలు కన్నది. ఇందులో భాగంగా ఓ చిన్నారిని కిడ్నాప్ చేసి పోలీసులకు చిక్కింది. ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు గంటల్లోనే ఛేదించారు. మంగళవారం పురానాహవేలిలోని డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో దక్షిణ మండల డీసీపీ సాయిచైతన్య మాట్లాడుతూ.. కిషన్‌బాగ్ ప్రాంతానికి చెందిన నసీంబేగంకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. అందరికీ పెండ్లిళ్లు జరిగినా..పెద్ద కూతురు అయేషాబేగం అలియాస్ వాసీంబేగంకు సంతానం కలుగలేదు. అయితే ఎలాగైనా కూతురు ఒక పాపను అందించాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం ఓ కుటుంబానికి చెందిన సభ్యులు కిషన్‌బాగ్ పార్క్‌కు వెళ్లడానికి టికెట్ల కోసం ఎదురు చూస్తున్నారు. అదే సమయంలో ఆ కుటుంబంలోని సంవత్సరంనర చిన్నారి ఆడుతూ రోడ్డు వైపునకు వచ్చింది. అదే అదనునుగా భావించిన నసీంబేగం ఆ చిన్నారిని ఎత్తుకుని మెయిన్ రోడ్డు దాటి సమీపంలోనే ఉన్న తన కూతురికి అప్పగించింది. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే.. టికెట్లు తీసుకున్న అనంతరం బాధిత కుటుంబ సభ్యులు చిన్నారి కనిపించక పోవడంతో ఆందోళన చెందుతూ సమీపంలో గాలించినా కనిపించలేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఫలక్‌నుమా ఏసీపీ సుధాకర్ .. కాలాపత్తర్, బహదూర్‌పుర, ఫలక్‌నుమా పోలీసులతో కలిపి మూడు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. బహదూర్‌పుర అదనపు ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం ఆధ్వర్యంలో 100కు పైగా సీసీ కెమెరాలను పరిశీలించారు. బహదూర్‌పుర క్రాస్‌రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నిందితులను గుర్తించిన పోలీసులు వెంటనే వారిని అదుపులోకి తీసుకుని చిన్నారిని రక్షించారు. అనంతరం చిన్నారిని వారి తల్లిదండ్రులకు అప్పగించారు. అయితే.. గంటల వ్యవధిలో చిన్నారిని రక్షించిన పోలీసులను డీసీపీ సాయిచైతన్య అభినందించారు. సమావేశంలో ఫలక్‌నుమా ఏసీపీ సుధాకర్‌తోపాటు అదనపు ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం, ఎస్సైలు శ్రీకాంత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పద్యనాటకాన్ని ఆధునీకరించాలి

రవీంద్రభారతి, డిసెంబర్ 26 : గుమ్మడి గోపాలకృష్ణ ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవాన్ని రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో మంగళవారం నిర్వహించారు. అమెరికా తెలుగు భాష, సంస్కృతి కళల పరిరక్షణకు విశేష కృషిచేస్తున్న సిలికానాంధ్రా వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కూచిభొట్ల ఆనంద్‌ను ఆత్మీయ స్వర్ణకంకణంతో సన్మానించారు. కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ ఉపసభాపతి డా.మండలి బుద్ధ ప్రసాద్ విచ్చేశారు. కార్యక్రమంలో వేమన ఫౌండేషన్ చైర్మన్ విశ్రాంత ఐపీఎస్ అధికారి చెన్నూరి అంజనేయరెడ్డి, ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్.వి. సుబ్రహ్మణ్యం, డాక్టర్ కె.కృష్ణయ్య, ప్రొ.డా. మూల్పూరి వెంకటరావు(యు.ఎస్.ఎ.) ఎ.ఎస్.ఆర్.ఫౌండేషన్ చైర్మన్ అరవా రామకృష్ణ, కళాపత్రి సంపాదకుడు డా.మహ్మద్ రఫీ, జనార్దన్‌మూర్తి, దైవజ్ఞశర్మ, జ్యోతి చింతలపూడి (యు.ఎస్.ఎ.),గీత, పాల్గొన్నారు.

జాతీయస్థాయి బైక్ రేసింగ్‌లో

నెగ్గిన హైదరాబాదీకి సన్మానం

చెన్నైలో జరిగిన జాతీయస్థాయి బైక్ రేసింగ్‌లో నెగ్గిన మెహిదీపట్నంకు చెందిన మహ్మద్ రియాజ్‌ను మంగళవారం ఎంఐఎం అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అభినందించారు. దారుస్సలాంలోని ఎంఐఎం కేంద్ర కార్యాలయంలో మహ్మద్ రియాజ్ ఎంపీ, ఎమ్మెల్యేలను కలిశారు. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. యువకులు స్వయంకృషితో తెలంగాణ రాష్ట్రానికి పేరుప్రతిష్టలు తీసుకురావడం ప్రశంసనీయమన్నారు. – **మెహిదీపట్నం, డిసెంబర్ 26**

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకలను ఫెలోషిప్ వర్షిప్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో పురానాపూల్ పాల్కీ గార్డెన్‌లో నిర్వహించారు. ఓల్డ్ సిటీ చార్జెస్ కన్వీనర్ బుర్రగళ్ల ఆనందం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫీకర్‌అలీ పాల్గొని కానుకలు అందజేశారు కార్యక్రమంలో పాస్టర్లు క్రిస్టఫర్, బాలరాజ్, ఇజ్రాయిల్ లలితమ్మ, బీఆర్ఎస్ నాయకులు ఇలియాస్‌ఖురేషీ, మంజుల పాల్గొన్నారు. **- చార్మినార్, డిసెంబర్ 26**

అపర్ణ 17 డిగ్రీస్ నార్త్ క్లబ్‌లో సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న గాయకులు

అబిడ్స్, డిసెంబర్ 26 : అపర్ణ 17 డిగ్రీస్ నార్త్ క్లబ్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రియల్ ఎస్టేట్ సంస్థ అపర్ణ కన్‌స్ట్రక్షన్ శంకర్‌పల్లి మోకిలలో ఇటీవల 17 డిగ్రీస్ నార్త్ పేరిట ఎక్సిక్లూసివ్ క్లబ్‌ను ఏర్పాటు చేయగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రముఖ వ్యక్తులతో జాగ్రత్తగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కాగా సభ్యుల ఎంపిక ప్రక్రియ పరిశీలించి తీసుకుంటారని చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా కార్యక్రమాలను ప్లాన్ చేసినట్లు వివరించారు. ఆరోగ్య, సాంకేతిక, ఆర్థిక, హాస్పిటాలిటీ, ఐటీ, రియల్ ఎస్టేట్ ప్రతి రంగంలోని ప్రముఖులు క్లబ్‌లో సభ్యత్వం తీసుకుంటున్నారని, రాబోయే రోజుల్లో సభ్యులకు బౌలింగ్, వీఆర్ గేమింగ్ అందుబాటులోకి తీసుకు వస్తామని, ప్రత్యేక కమ్యూనిటీని సృష్టించడమే తమ లక్ష్యమన్నారు.

మలక్‌పేట్‌లోని అయ్యప్ప ఆలయం వద్ద రాముయాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన రథయాత్రలో గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు, సెట్విన్ మాజీ డైరెక్టర్ ఎస్.ధన్‌రాజ్ పూజలు చేశారు. నాని గురు స్వామి, పొల్కం గురు స్వామి, చింటు స్వామి పాప గౌడ్ స్వామి, ప్రశాంత్ గురుస్వామి పాల్గొన్నారు. **- అబిడ్స్, డిసెంబర్ 26**